జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 14 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 4



## జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు
# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి,విక్రయదారులు,సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటూనే,వినియోగదారులకు సరఫరా మార్గాలను అడ్డుకోవడం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.నేర సమీక్షాసమావేశం

మిగతా 2 లో...



2 లో..

# కన్నవారి పేగు బంధం... కరిగిపోతున్న ఎన్నారై మోజు!

- విదేశాల్లో బిడ్డల స్థిరపడటం వెనుక కన్నవారి కన్నీటి కావ్యం
- ముగింపు లేని కన్నీటి వ్యథ

విదేశాల్లో బిడ్డలు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు.లండన్,అమెరికా,ఆస్ట్రేలియా అంటూ సమాజంలో గొప్పగా చెప్పకునే రోజులు ఇవి.కానీ, ఆ రంగుల ప్రపంచం వెనుక కన్నవారి కన్నీటి వ్యథలు,అనాథలుగా మారుతున్న వృద్ధాప్యాలు సమాజం ముందు ముళ్లులా గుచ్చుకుంటున్నాయి.కంటికి రెప్పలా పెంచి, కడుపు కట్టుకుని విదేశీ విద్యను అందించిన కన్నవారికి, చివరి వయసులో మిగులుతున్నది కేవలం ఒంటరితనం, అవసాన దశలోని రోదనలు మాత్రమే.

# బోధన పరిశీలిస్తూ... విద్యార్థుల ప్రగతి తెలుసుకుంటూ...!



- ఉపాధ్యాయుడుగా మారి...ప్రశ్నలను సంధిస్తూ..
- గురుకులంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్.
- బౌద్ధక్షేత్రం, రామదాసు ధ్యాన మందిరం సందర్శన.

**నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రజా జ్యోతి:** గురుకులంలో ఉపాధ్యాయుల బోధన పరిశీలిస్తూ... ఉపాధ్యాయుడు గా మారి విద్యార్థులకు పలు ప్రశ్నలను వేసి.. సమాధానాలు తెలుసుకున్నారు. గురుకులం అంతా కలియతిరిగారు..విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. నేలకొండపల్లి మండలం లోని సింగారెడ్డిపాలెం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఫారస్కుమార్ గురువారం 'ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు, ఆధ్యాపకులతో ప్రత్యేకంగా మాట్లాడారు...వారికి 'విద్యాభివృద్ధి కి తీసుకోవాల్సిన పలు సూచనలు చేశారు. గురుకులంలో" అందిస్తున్న విద్య పై అడిగి తెలుసుకున్నారు.బోధన,ఫలితాలు ఇతరత్రా అంశాల పై చర్చించారు.అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. వారి ప్రగతి, పాఠ్యాంశాల పై అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుడుగా

మిగతా 2 లో...

# జిల్లా కాంగ్రెస్ వ్యవహారాలపై సచిన్ సావంత్ తో నూతి సత్యనారాయణ గౌడ్ భేటీ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** జిల్లా అధ్యక్షులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల కో-ఇంచార్జి సచిన్ సావంత్ గురువారం గాంధీభవన్ లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కూర్పు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం,మండల, పట్టణ, గ్రామ, బూత్ లెవెల్ కమిటీల



వ్యవహారాలపై సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు. ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత శాసనసభ్యుల ఆమోదంతో నియమించబడిన బూత్ లెవెల్ ఏజెంట్లు మొదటి దశలో కష్టపడి

మిగతా 2 లో...

# నిజాలు తెలుసుకొని మాట్లాడు కౌశిక్ రెడ్డి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు

**మధిర, ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. "కౌశిక్ రెడ్డి మాటలు మాట్లాడేటప్పుడు ఒక వ్యక్తిపై నిజాలు తెలుసుకొని మాట్లాడాలి అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి



తీసుకోవాలి అని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆయన అభిమానులు తగిన రాజకీయ సమాధానం ఇస్తారు" అని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి గతంలో ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముందుగా దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన అప్పులను మరియు పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వయస్సులో పెద్దవారిని గౌరవించే వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, ఆయనను కించపరిచేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. "పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక పేరు మాత్రమే కాదు.. ప్రజలకు కష్టకాలంలో

మిగతా 2 లో...

## బోధన పరిశీలిస్తూ...

(మొదటి పేజీ తరువాయి...)

మారి... పలు అంశాల ను విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టారు. వంట గదులు, డైనింగ్ హాలు పరిసరరాలను పరిశీలించారు. గురుకులం అంతా శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. నాణ్యమైన ఆహారం అందుతుందా అని విద్యార్థులను ప్రశ్నించారు. గురుకులంలో సీసీ కెమేరాలు నిరంతరం పర్యవేక్షణ లో ఉంటుందా అని ప్రశ్నించారు. అనంతరం నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం ను సందర్శించి క్షేత్రం యెక్క విశిష్టత ను అడిగి "తెలుసుకున్నారు. భక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జిల్లా కాంగ్రెస్ వ్యవహారాలపై సచిన్ సావంత్ తో నూతి సత్యనారాయణ గౌడ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి...)

పనిచేశారని అన్నారు. త్వరలో రెండవ దశ ప్రారంభం కానుందని, రెండవ దశ అత్యంత కీలకమైనదని, శ్రేణులందరినీ సమాయత్తం చేయాలని సచిన్ సావంత్ దిశా నిర్దేశం చేశారని వెల్లడించారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని పలు సూచనలు చేశారని పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా అనుబంధ సంఘాలైన ఐ ఎన్ టి యు సి, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సేవాదళ్, ఎస్సీ సెల్, ఎస్టి సెల్, కిసాన్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, డాక్టర్స్ సెల్ వ్యవహారాలపై కూడా చర్చ జరిగిందన్నారు. ప్రజాపాలన అందిస్తున్న ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని సచిన్ సావంత్ సూచించారని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. రాబోయే రోజుల్లో సచిన్ సావంత్ ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని అన్నారు.

## నిజాలు తెలుసుకొని మాట్లాడు కౌశిక్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

అండగా నిలిచే ఒక బ్రాండ్. ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయం చేయాలనే గొప్ప మనసున్న నాయకుడు" అని రాంబాబు పేర్కొన్నారు... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, శ్రీనివాస్ రెడ్డి తరపున తాము ఎక్కడికి రావాలో, ఎప్పుడు రావాలో కౌశిక్ రెడ్డి సమయం, తేదీ ప్రకటించాలని సవాల్ విసిరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రులపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తున్నారో రాబోయే రోజుల్లో ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తాయని అన్నారు. "మరోసారి మంత్రులు లేదా కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో, రాజకీయంగా దీటైన సమాధానం ఇస్తాం. ప్రజలే అంతిమ నిర్ణేతలు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా అధికారంలోకి వస్తుంది"అని రాంబాబు అన్నారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

గురువారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టి బాధితులను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయడం చాలా ముఖ్యమని అన్నారు. పాఠశాలలు, కాలేజీలలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. సమాజిక మాధ్యమాల అతిగా వాడకం వల్ల పిల్లలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్ బుక్, గేమింగ్ యాప్ ల ద్వారా నేరగాళ్లు మైనర్ పిల్లలతో స్నేహం చేస్తున్నారని, పిల్లలను ప్రేమ పేరుతో నమ్మించి, లోబరుచుకుని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వ్యక్తిగత ఫోటోలు సేకరించి వాటిని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనివల్ల పోక్సో కేసు ఫిర్యాదులు సైతం పెరుగుతున్నాయని అన్నారు. జిల్లా లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీ సు యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని, వాహనదారులు వేగ పరి మితులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరిని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. చోరీ సొత్తు రికవరీ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయడానికి సాంకేతికతను, ప్రత్యేక బృందాలను ఉపయో గించాలని, అదేవిదంగా రాత్రి గస్తీని పెంచడం, సీసీ కెమెరాల నిఘా, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా దొంగతనాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీ పీ రామానుజం, ఏసీపీలు వసుందర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, సారంగపాణి, నరసింహరావు, మహేష్, సాంబరాజు, సత్యనారాయణ, సర్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# కన్నవారి పేగు బంధం... కరిగిపోతున్న ఎన్నారై మోజు!

- విదేశాల్లో బిడ్డల స్థిరపడటం వెనుక కన్నవారి కన్నీటి కావ్యం
- ముగింపు లేని కన్నీటి వ్యథ

**విదేశాల్లో బిడ్డలు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు. లండన్, అమెరికా, ఆస్ట్రేలియా అంటూ సమాజంలో గొప్పగా చెప్పుకునే రోజులు ఇవి. కానీ, ఆ రంగుల ప్రపంచం వెనుక కన్నవారి కన్నీటి వ్యథలు, అనాథలుగా మారుతున్న వృద్ధాప్యాలు సమాజం ముందు ముళ్లులా గుచ్చుకుంటున్నాయి. కంటికి రెప్పలా పెంచి, కడుపు కట్టుకుని విదేశీ విద్యను అందించిన కన్నవారికి, చివరి వయసులో మిగులుతున్నది కేవలం ఒంటరితనం, అవసాన దశలోని రోదనలు మాత్రమే.**

### కన్నవారి త్యాగాలు... బిడ్డల విదేశీ కలలు

ప్రతి తల్లిదండ్రుల కల తమ పిల్లలను ఉన్నతంగా చూడటమే. ఆశయ సాధన కోసం వారు పడని కష్టం లేదు, చేయని త్యాగం లేదు.

**ఆస్తులు తెగనమ్మి:** బిడ్డల పైచదువుల కోసం, వీసాల కోసం, విదేశీ యూనివర్సిటీల ఫీజుల కోసం ఎందరో తల్లిదండ్రులు తమ కష్టార్జితమైన ఆస్తులు, పొలాలు తెగనమ్మారు.

**రుణాల భారం:** బిడ్డల భవిష్యత్తే తమ భవిష్యత్తు అనుకుని ఏళ్ల తరబడి బ్యాంకుల వద్ద క్రెడిట్ లు, అప్పులు చేసి కడుపు ఎండబెట్టుకున్నారు.

**సొంత సుఖాలు త్యాగం చేసి:** కనీసం ఒక మంచి బట్ట కట్టుకోకుండా, వేళకు సరిగ్గా తినకుండా తమ బిడ్డ విదేశాల్లో కలలు కనాలనే ఉద్దేశంతో దేహాన్ని శుష్కింపజేసుకున్నారు. విదేశాల్లో సెటిల్‌మెంట్ స్వదేశంలో మర్చిపోయిన బంధాలు

తీరా బిడ్డలు విదేశాల్లో అడుగుపెట్టి, చదువులు పూర్తి చేసి, లక్షల జీతాలతో ఉద్యోగాలు సాధించాక కథ మారుతోంది. పచ్చని జీవితాల్లో స్థిరపడిన



తర్వాత, కన్నవారి కష్టాన్ని మర్చిపోతున్నారు. ప్రారంభంలో ప్రతిరోజూ ఫోన్ చేసిన కొడుకులు, కూతుళ్లు రోజులు గడిచేకొద్దీ వారానికి ఒక సారి, ఆ తర్వాత నెలకు ఒకసారి మాట్లాడటమే గగనంగా మారుస్తున్నారు. కన్నవారికంటే కూడా అక్కడ అనుభవించే విలాసవంతమైన జీవన శైలి, భౌతిక సుఖాలే బిడ్డలకు ప్రాధాన్యతగా మారుతున్నాయి.

### అనాథలుగా కన్నపేగులు... ముదిమి వయసులో విలవిల

వృద్ధాప్యం ఒక శాపంలా మారిన వేళ... నడవలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులు తమ బిడ్డల రాక కోసం వాకిలి వైపే కళ్లు కాయలు కాచేలా చూస్తున్నారు.

"డబ్బులు పంపితే సరిపోతుందా? మాకు కావలసింది పైసలు కావు... బిడ్డల పలకరింపు, ప్రేమతో కూడిన ఆప్యాయత" అని రోపిస్తున్న వృద్ధుల సంఖ్య నేడు సమాజంలో వేలల్లో ఉంది.

రోగాలు చుట్టుముట్టినప్పుడు, శరీరంలో శక్తులు ఉడిగిపోయినప్పుడు మంచానికే పరిమితమైన కన్నవారిని పలకరించే దిక్కు లేదు. తల్లిదండ్రులకు సేవ చేయాల్సిన వయసులో, వారిని వృద్ధాశ్రమాలలో చేర్పించి చేతులు దులుపుకుంటున్నారు. విదేశాల్లో బిజీ జీవితం, ఉద్యోగం, వీసా సమస్యల సాకుతో స్వదేశానికి రావడానికి మొహం చాటేస్తున్నారు. రోగాలు వచ్చినా కడసారి చూపులకూ నోచుకోని దుస్థితి అత్యంత విషాదకరమైన విషయం ఏమిటంటే, కన్న వారు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో ఉన్నప్పుడు కూడా విదేశాల్లోని బిడ్డలకు సమయం చిక్కడం లేదు.

**ఆసుపత్రి వార్డులలో ఒంటరి పోరాటం:** శస్త్రచికిత్సలు జరిగే సమయంలో, నరకయాతన అనుభవిస్తున్న సమయంలో కనీసం చెయ్యి పట్టుకుని ధైర్యం చెప్పే బిడ్డలు పక్కన ఉండటం లేదు.

**కడసారి చూపుకు కూడా దక్కని ప్రాధాన్యత:** చివరికి తల్లికో, తండ్రికో నూరేళ్లు నిండి శవంలా మారినా... విమానం టికెట్లు దొరకలేదని, లీవ్స్ దొరకలేదని, కడసారి చూపులకు కూడా రాని నిర్దయ లోకంలో జీవిస్తున్నారు.

**పరాయి చేతుల మీదుగా అంత్యక్రియలు:** ఏ బిడ్డ కోసమైతే జీవితాన్ని ధారపోశారో, ఆ బిడ్డ కనీసం కొరవి దయ్యడానికి కూడా అందుబాటులో లేకపోవడం సమాజానికి తీరని మచ్చ.

సామాజిక స్పృహ అవసరం –మన స్సాక్షిని ప్రశ్నించుకుందాం


డబ్బు, హోదా, విదేశీ జీవితం తాత్కాలికం. కానీ నిను కని, పెంచి, ఈ స్థాయికి తెచ్చిన తల్లిదండ్రులు శాశ్వతం కారు. వారితో గడిపే ప్రతి నిమిషం అమూల్యం.

**బిడ్డలకు విజ్ఞప్తి:** మీరు సంపాదించే డాలర్లు, పౌండ్లు మీ కన్నవారి ప్రాణాలను, ఒంటరితనాన్ని భర్తీ చేయలేవు. ఉద్యోగాలు, కెరీర్ ముఖ్యామే... కానీ మిమ్మల్ని ఈ లోకంలోకి తెచ్చిన కన్న వారిని అనాథలుగా వదిలేయడం మానవత్వానికే నిదర్శనం కాదు.

సమాజం ఆలోచించాలి: విదేశీ విద్య పేరుతో కన్నవారిని వృద్ధాశ్రమాలకు నెట్టే ఈ సంస్కృతిని అందరూ ఏకమై నిరసించాలి.

**వృద్ధుల సంక్షేమ చట్టాలు:** ప్రభుత్వం, చట్టాలు కూడా ఎన్నారై పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రుల బాధ్యతను కచ్చితంగా స్వీకరించేలా, వారికి సరైన రక్షణ, సేవలు అందేలా కఠిన నిబంధనలు అమలు చేయాలి. కన్నవారి రుణం తీర్చుకోలేని జీవితం, ఎంతటి విదేశీ హోదా ఉన్నా వ్యర్థమేనని ప్రతి ఒక్కరూ గుర్తించాలి





ప్రజా జ్యోతి పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్

# మహిళల ఆర్థిక స్వావలంబనకు సిడిఏ చేయూత


- కష్టపడితే ఏ స్థాయికైనా ఎదగొచ్చు
- మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్
- పేద ఒంటరి మహిళలకు ఐదు నెలల కుట్టుమిషన్ శిక్షణ సిడిఏ కార్యదర్శి ఏనోష్ కుమార్



**కల్లూరు ఆగస్టు 13 ప్రజా జ్యోతి:** పేద ఒంటరి మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అందించి శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు సర్టిఫికెట్ అందిస్తున్న సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సేవలు అభినందనీయమని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ అన్నారు. కల్లూరు లోని చంద్రుపట్ల రోడ్డులో సిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టాన్ని నమ్ముకుని ముందుకు సాగితే ఏ స్థాయికైనా ఎదగవచ్చని తాను కూడా ఇదే ప్రాంతంలో టైలర్ గా పనిచేసి కుటుంబాన్ని పోషించుకుంటూ ఆర్థికంగా ఎదిగానని మోహన్ నాయక్ తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు కుట్టు పని ద్వారా ఆదాయం సమకూర్చుకొని ఆర్థిక స్వలంబన సాధించాలని మరో నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సిడిఏ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రెవరెండ్ ఏనోష్ కుమార్ మాట్లాడుతూ ఐదు నెలలపాటు ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో పాటు సర్టిఫికెట్ మిషన్ అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఇప్పటివరకు ఆరు బ్యాచులలో 240 మంది మహిళలకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. తాగునీ టి సమస్య ఉన్న ప్రాంతాల్లో ఉచిత చేతి పూంపులు ఏర్పాటు చేస్తున్నామని, 15వ వార్డు కౌన్సిలర్ నాగమణి శ్రీకాంత్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో త్వరలో చేతి పంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్, కాటేపల్లి కిరణ్, మట్టూరు జనార్ధన్, చారగుండ్ల సందీప్, జాన్ పరంజ్యోతి, రాయల తిమోతి, తేలూరి సంజీవరావు, జీవన్ కుమార్, శాలెం దాసన్న యెహోషువ, రాయల్ థామస్, కుట్టు మిషన్ శిక్షణ టీచర్ మేరీ గోల్డ్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల స్కూల్లో ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ కు ప్రభుత్వ టీచర్ వెదింపులు

- డి ఈ ఓ కు ఫిర్యాదు చేసిన బాధిత యువతి



**కామేపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 13** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల ఎంపీపీ ఎస్ స్కూల్లో ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ గా విదులు నిర్వహిస్తున్న యువతి పై అదే పా ఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆమదాల ప్రసాద్ వేధింపులకు పా ల్పడుతున్నట్లు బాధిత యువతి ఖమ్మం డిఇఓ కు ఫిర్యాదు చేశారు ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన భార్యకు ఉద్యోగం ఇప్పించే లానే ఉద్దేశంతో యువతి విధులకు ఆటంకం కలిగిస్తూ తరగతి గదిలోకి వచ్చి సెల్ఫోన్తో ఫోటోలు వీడియోలు తీస్తూ ఆమెను బెదిరిస్తున్నారని బాధితురాలు బిఈఓ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు పిల్లల తల్లిదండ్రులతో తనపై తప్పుడు ప్రచారం చేయిస్తూ పిల్లలను తన తరగతి గది నుండి బలవంతంగా మొదటి తరగతి గదుల్లోకి మారుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశా రు గత నెల రోజులుగా జరుగుతున్న ఈ ఏ దింపుల వల్ల తను విధులు నిర్వహించడం కష్టంగా మారిందని ఆమె ఆ ఫిర్యాదులో వాపోయారు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తన విధులకు రక్షణ కల్పించాలని ఆమె జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

- యూఎస్పీసీ కల్లూరు మండలం నాయకులు




**కల్లూరు ఆగస్టు 13 : ప్రజా జ్యోతి** ఉపాధ్యాయులు ఉద్యోగులు పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూఎస్పీసీ కల్లూరు మండల నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపుమేరకు చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా తహశీల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం సమర్పించారు. పీఆర్సీలు అమలు పెండింగ్లో ఉన్న డీఏలు, ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ల బిల్లుల చెల్లింపు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు హెల్త్ కార్డుల సక్రమ నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే పర్యవేక్షక పోస్టుల భర్తీతో పాటు కేజీబీవీ మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆగస్టు 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు 29న హైదరాబాద్ లో మహా ధర్నా నిర్వహిస్తామని అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూఎస్పీసీ మండల నాయకులు రాయల నాగేశ్వరరావు, కే. విజయ్ కుమార్, బి. కృష్ణా నాయక్, కోట వెంకటేశ్వరరావు, కాపు ఆదినారాయణ స్వామి, టంగుటూరి రాంబాబు వి. నాగమణి, పున్నం శ్రీలక్ష్మి , మనుపాటి వెంకటేశ్వరరావు, జి. సుజాత, బి. శ్రీను, వి. అశోక్, యర్నం నాగరాజు, చావా శ్రీనివాసరావు, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రయ్య సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రజా జ్యోతి:** ఆత్మా పాలేరు డివిజన్ మాజీ చైర్మన్ జోగుపర్తి వీరభద్రయ్య సేవలు మరవలేనివి అని పలువురు వక్తలు కొనియాడారు.. మండలం లోని అసాసాగారం లో ఇటీవల మృతి చెందిన ఆత్మా పాలేరు డివిజన్ మాజీ చైర్మన్ వీరభద్రయ్య దశ , దిన కర్మ కార్యక్రమం ను గురువారం నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు..ఆయన జీవితం ప్రజా సేవకు అంకితం చేశారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేశారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి పని చేశారని పేర్కొన్నారు. ఆయన సేవలు ఎప్పటికీ మరవలేమన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వివిధ పార్టీల నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, నెల్లూరి భద్రయ్య, మైశా శంకర్, పావులూరి వెంకటేశ్వరరావు, ఆరెకట్ల కొండలరావు, వెన్నబోయిన శ్రీనివాసరావు, మాదాసు ఆదాం, షేక్ హుస్సేన్, నల్లాని మల్లిఖార్జునరావు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గుండా బ్రహ్మం, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భరణిపాడులో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటే కార్యక్రమం






**వేంసూర్ ఆగస్ట్ 13 ప్రజా జ్యోతి** మండలంలో భరణిపాడు గ్రామంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈతమొక్కలు నాటే కార్యక్రమం జరిగింది గ్రామంలో గల నల్లచెరువు కట్ట ప్రాంతంలో ఈత మొక్కలు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గురువారం నాటే కార్యక్రమం గొప్పగా జరిగింది కట్ట గట్టితనానికి పర్యావరణకి ప్రాముఖ్యమైన ఈ మొక్కలను కట్ట చుట్టూ నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై అలాగే కానిస్టేబుల్స్ మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ సర్పంచ్ ప్రసాద్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు ఫీల్డ్ అసిస్టెంట్ ఆదినారాయణ మొదలైన వారు పాల్గొన్నారు.

# 13 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత

- ఎస్సై శ్రీనివాస్ రెడ్డి



**నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రజా జ్యోతి :** నేలకొండపల్లి పోలీసులు గురువారం ఉదయం చేపట్టిన తనిఖీల్లో సఫారీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. వాహనంలో మొత్తం 26 బస్తాల్లో సుమారు 13 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సఫారీ వాహనాన్ని స్వాధీనం చేసుకుని, బియ్యాన్ని సీజ్ చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి రాయగూడెం గ్రామానికి చెందిన సురేష్ పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టి బియ్యం అక్రమ తరలింపును అడ్డుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా కొనసాగుతుందని తెలిపారు.

# అరుణావర్ణమైన ఖమ్మం పురవీధులు

- పలు డివిజన్లలో సిపిఐ పాదయాత్ర
- -జడ్పి సెంటర్ నుండి మహాప్రదర్శన

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పురవీధులు గురువారం ఎరుపెక్కాయి. మోడి విధానాలను నిరసిస్తూ,రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో సిపిఐ పాదయాత్ర నిర్వహించింది.సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలోని బృందం రోటరీనగర్ సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమై రోటరీ నగర్,ఇందిరానగర్ ద్వారా జెడ్పి సెంటర్ కు చేరుకున్నది. జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేతృత్వంలో నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమై పాదయాత్ర కాల్వఒడ్డు, గాంధీ చౌక్, కమాన్ బజార్ పాత మున్సిపాలిటీ, శుక్రవారపు పేట మీదుగా జడ్పి సెంటర్ కు చేరుకున్నది. జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి నేతృత్వంలో అల్లీపురం క్రాస్రోడ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన సంబానీనగర్,ముస్తాఫానగర్, బోనకల్ రోడ్డు మీదుగా జడ్పి సెంటర్ కు చేరుకొని, అక్కడి నుండి మహాప్రదర్శన ప్రారంభమైంది.వందలామంది డప్పు కొలాట దళాలు ముందు నడవగా ఎర్రదండు వైరారోడ్ లో కదం తొక్కింది. పాతబస్టాండ్,మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. పాదయాత్రకు పలువురు సంఘీభావం తెలిపారు. మమత ఆసుపత్రి వద్ద డాక్టర్ బాగం కిషన్ రావు సిహెచ్ సత్యానారాయణరెడ్డి పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి సత్కరించారు. వైరా రోడ్లో డాక్టర్ గోర్కి ఆసుపత్రి సి బ్బంది ఏలూరి కృష్ణప్రసాద్ నేతృత్వంలో పాదయాత్ర బృందానికి పూలమాలలు వే సి అభినందనలు తెలిపారు.జమ్మిబండ సమీపంలో గల పోటు ప్రసాద్ స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని జమ్ముల జితేందర్ రెడ్డి ఆవిష్కరించగా,షేక్ జానిమి యా, కొండపర్తి గోవిందరావు, బిజి క్లైమెంట్ ,మల్లేష్, వరద నరసింహారావు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## ప్రపంచ అవయవదాన దినోత్సవం

- డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి దేవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ,ఖమ్మం ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి, ఖమ్మంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మాట్లాడుతూ, అవయవదానం ద్వారా మరణానంతరం కూడా విలువైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని,అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అవయవదానం చేయదలచిన వారు నమోదు చేసుకునే విధానం, అవయవదానానికి సంబంధించిన సమ్మతి,చట్టపరమైన అంశాలు మరియు పాటించాల్సిన విధివిధానాలను వివరించారు. అవయవదానం పూర్తిగా స్వచ్ఛందంగా,చట్టబద్ధమైన ప్రక్రియలో జరగాలని, అవయవాల అక్రమ వ్యాపారాన్ని చట్టం నిషేధిస్తుందని తెలిపారు.అవయవదానంపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా అవసరమైన రోగులకు కొత్త జీవితాన్ని అందించవచ్చని,యువత కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ నరేందర్,వైద్య సిబ్బంది, శిక్షణ పొందుతున్న విద్యార్థులు,డీఎల్ఎస్ఏ ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గురు ప్రసాద్ జన్మదిన వేడుక సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్లో పండ్ల పంపిణీ



**మధిర ప్రజా జ్యోతి** రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు మరియు గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ జన్మదిన వేడుకలను సామాజిక సేవతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మధిర పట్టణ లో గురువారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు ఆదరణ ఫౌండేషన్ అనాధాశ్రమం లో నివసిస్తున్న వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆపిల్, అరటి, నారింజ తదితర పండ్లను వృద్ధులకు అందజేసి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గురు ప్రసాద్ మాట్లాడుతూ, పుట్టినరోజు అంటే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం కాదు. సమాజంలోని బాధితులకు, వృద్ధులకు సేవ చేయడమే అసలైన వేడుక. వారి ఆశీర్వాదమే మనకు అసలైన గిఫ్ట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకులు నిస్సి గురుసేవ ఫౌండేషన్ సభ్యులు వెల్లంకి బాబు రావు,గడల రామారావు,రాయబారపు పుల్లయ్య,, దోర్నాల ప్రభాకర్,ఇనపనూరి ప్రదీప్ కుమార్ వేల్పుల పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మోర పద్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రజా జ్యోతి:**మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మోర పద్మ కుటుంబాన్ని గురువారం రాష్ట్ర మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పరామర్శించారు. మండల కేంద్రంకు చెందిన మేజర్ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోర మల్లయ్య సతీమణి పద్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకుని ఆమె నివాసం కు వెళ్లి చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ని తెలియజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు. చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, నల్లాని మల్లిఖార్జునరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య యాత్ర ముగింపు సభకు భారీగా తరలిన సీపీఐ శ్రేణులు

- దంతాల బాలరాజు అధ్యక్షతన కాకరవాయి, కొక్కిరేణి, ఎర్రగడ్డ నుంచి తరలింపు
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన
- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్




**తిరుమలాయపాలెం, ఆగస్టు 13 ప్రజా జ్యోతి** బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర ముగింపు సభకు సీపీఐ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు అధ్యక్షతన తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామాల నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ముగింపు సభకు బయలుదేరారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించాలనే లక్ష్యంతో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించినట్లు సీపీఐ నాయకులు తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ యాత్ర ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, పేదలు, నిరుద్యోగులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఐ నాయకులు కోరారు. ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత బలోపేతం చేసేందుకు ముగింపు సభలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు.కాకరవాయి, కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామాల నుంచి సీపీఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు, మండల అధ్యక్షుడు బత్తుల రాధాకృష్ణ, కాకరవాయి ఏఐటియుసి నాయకులు భూక్య శ్రవణ్, ధరావత్ శ్రీను, నల్లగట్టు జనార్ధన్, నల్లగట్టు సామేలు, నల్లగట్టు రవి, నల్లగట్టు శ్రీను, మండలి సైదులు, తవడబోయిన గోపయ్య,దాసరి రాములు, రైతు సంఘం నాయకులు వీరబోయిన శ్రీను, పెనుగొండ కనకయ్య, మోర మల్సుర్, మోర ఉపేందర్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- యుఎస్ పిసి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ






**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారం గ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడం, పిఆర్సి అమలు చేయడం తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సం ఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మొదటి దశలో భాగంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఎర్రుపాలెం మండల తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం సమర్పించడం జరిగింది.అనంతరం యుఎస్పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు అను మోలు కోటేశ్వరరావు ముత్తయ్య మాట్లాడుతూ.... పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలైనా అమ లు చేయడం లేదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డి ఎలు పెండింగ్లో ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షనర్ల కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం లేదని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయకపోవడం, ఆశాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని, పర్యవేక్షకు పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీ, మోడల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహించనున్నామని, అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి కంచర్ల శ్రీనివాసరావు నుంద్రు వెంకటేశ్వరరావు భూషణ్ రాజ్ నీలం సైదారావు టి వెంకటకృష్ణ నరాల సాంబశివరెడ్డిసుధాకర్ ఎన్ జ్యోతి ధనలక్ష్మి రత్నకుమారి నరసింహారావు ఉపేంద్ర సతీష్ రవికుమార్ సుబ్బరామరాజు బాలకృష్ణ నిరంజన్ పుల్లారావు జి శ్రీనివాస్ శంకర్ రామకృష్ణ మురళి రిటైర్ ఉపాధ్యాయులు నీలం అజయ్ కుమార్ బండారుపల్లి రాజారావు మురళి పాల్గొన్నారు.

## గురుకుల మరియు కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పి ఆర్టియు కృషి చేస్తుంది

- టి ఆర్టియు జిల్లా బాధ్యులు ఆర్ రంగారావు ఆర్.బ్రహ్మారెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మధిర మరియు ఎర్రు పాలెం మండల శాఖల ఆధ్వర్యంలో మధిర ఎర్రుపాలెం మండలాల్లో BC, SC, మైనార్టీ మరియు KGBV పాఠశాలలను సందర్శించి సంఘ సభ్యత్వ నమోదుచేపట్టిననాయకులు గురువారం మధిర పట్టణ మరియు కృష్ణాపురం ప్రాంతాల్లో ఉన్న గురుకుల పాఠశాలలను మరియు ఎర్రుపాలెం మండలంలోని గురుకుల పాఠశాలను కేజీబీవీ పాఠశాలను సందర్శించి సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు మధిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి పోలే సుధాకర్ ఎర్రుపాలెం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మదన్మోహన్ రెడ్డి యం.బాబురావు పేర్కొన్నారు ఈ క్యాంపెయిన్ లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి లు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న టైం టేబుల్ మార్పు కేర్ టేకర్ నియామకం O10 ద్వారా వేతనాలు సెలవుల్లో పనిచేసిన వారికి కేజీబీవీ ల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టైం స్కేల్ మంజూరు, కేర్ టేకర్ నియామకం తదితర సమస్యల పరిష్కారానికి టి ఆర్టియు కృషి చేస్తుందనిపిఆర్టియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కృషితో ఎస్ సి మరియు మైనార్టీ గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్పించడం జరిగిందని త్వరలోనే ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో పి ఆర్టియు రాష్ట్ర శాఖ కృషితో వారి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.పిఆర్టియు కు సభ్యత్వం అందించి సంఘాన్ని ఆదరించిన గురుకుల మరియు కేజీబీవీ ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ ఎర్రుపాలెం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మదన్ మోహన్ రెడ్డి యం.బాబురావు జిల్లా బాధ్యులు ఎస్.సంగిరెడ్డి వి.నాగరాజు ఎర్రుపాలెం మండల మహిళా బాధ్యురాలు భవాని పిఆర్టియు గురుకుల అనుబంధ సంఘ బాధ్యులు బి.మహేష్ బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.